


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 17-02-2024 సంపుటి : 06 సంచిక : 160 పేజీలు : 8 వెల : రూ 3-00

# ఎన్నికల బాండ్ల ద్వారా బీజేపీకి రూ.6,566 కోట్లు



న్యూఢిల్లీ: ఎన్నికల బాండ్లను సుప్రీంకోర్టు రద్దు చేసిన విషయం తెలిసిందే. అయితే రాజకీయ పార్టీలకు సమర్పించే ఆ బాండ్ల గురించి కొన్ని వివరాలు తెలిశాయి. ఆ బాండ్ల ద్వారా అధికారంలోని బీజేపీ పార్టీకి 6566 కోట్లు వచ్చినట్లు తెలుస్తోంది. జస్టిస్ సంజీవ్ ఖన్నా ఇచ్చిన తీర్పులో కొన్ని పార్టీల లావాదేవీలు వెల్లడయ్యాయి. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ కన్నా.. బీజేపీకి సుమారు ఆరు రెట్లు అధికంగా ఎన్నికల బాండ్ల రూపంలో వచ్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్‌కు బాండ్ల రూపంలో కేవలం 1123 కోట్లు మాత్రమే వచ్చాయి. ఎలక్టోరల్ బాండ్ల విధానాన్ని ప్రశ్నించిన సీపీఎం పార్టీ.. ఒక్క రూపాయి కూడా ఆ రూపంలో రాలేదని నిర్ధారించారు. పార్లమెంట్‌లో పొందిపరిచిన సమాచారం ప్రకారం ఇప్పటి వరకు 16,518 కోట్లు ఎన్నికల బాండ్ల రూపంలో ఆయా రాజకీయ పార్టీలకు వచ్చాయి. అయితే పార్లమెంట్‌లో పార్టీ వివరాలను వెల్లడించలేదు. కానీ సుప్రీంకోర్టు తీర్పులో ఆయా పార్టీలకు ఎంత వచ్చిందో తేలింది. ఎలక్టోరల్ బాండ్లను అందించిన దాతలు వివరాలను మాత్రం వెల్లడించలేదు. బాండ్ల రూపంలో 2017 నుంచి 2023 మధ్య కాలంలో బీజేపీకి సుమారు 6,566 కోట్లు వచ్చాయి. బాండ్ల అందుకున్న పార్టీల్లో టీఎంసీకి 1092 కోట్లు ముట్టాయి. బీజూ జనతాదళ్‌కు 774 కోట్లు, డీఎంకేకు 616 కోట్లు, బీఆర్ఎస్‌కు 386 కోట్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్‌కు 383 కోట్లు, టీడీపీకి 146 కోట్లు, శివసేనకు 101.38 కోట్లు, ఆమ్ ఆద్మీ పార్టీకి 94.28 కోట్లు .. బాండ్ల రూపంలో వచ్చాయి.

# జగ్గయ్యపేటలో 150 అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించిన ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్




నందిగామ ఫిబ్రవరి 16, )ప్రభుత్వ విప్ ఉ జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపి కేశినేని నాని, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ స్వాతంత్ర్య పోరాట ఘట్టాలను, దేశభక్తిని, భారతీయుల ఐక్యతను ప్రతిబింబించేదే జాతీయ జెండా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ జెండా అనేది మన గుర్తింపు జాతీయవాద భావన మనలో నిరంతరం స్ఫూర్తి రగిలిస్తూ ఉండాలి ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ జగ్గయ్యపేటలో పట్టణంలో జాతీయ రహదారి వెంబడి పురపాలక సంఘం ఆధ్వర్యంలో రూ60 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటుచేసిన పార్కు, వాటర్ ఫౌంటెన్ లతో మధ్యన 150 అడుగుల జాతీయ పతాకాన్ని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ శుక్రవారం ఆవిష్కరించారు ముందుగా గవర్నర్ అబ్దుల్ నజీర్ కి స్థానిక ఎమ్మెల్యే ఉ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, ఎంపీ కేశినేని నాని , ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ , జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు సాదర స్వాగతం పలికారుఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ మన జాతీయ జెండా అనేది భారతదేశ గుర్తింపు అని త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించడం ద్వారా భారతీయులందరిలోనూ జాతీయవాద భావన మేల్కొల్పాలన్నదే ముఖ్యోద్దేశమన్నారు 1947 జూలై 22న రాజ్యాంగ సభ మన జాతీయ పతాకానికి ఆమోదం తెలిపిందని మన తెలుగువాడైన మన కృష్ణా జిల్లా వాసి అయిన పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ పతాకానికి 1921లో మహాత్మా గాంధీ ఆమోదం తెలిపారని వివిధ మార్పులతో 1947లో త్రివర్ణ పతాకంగా రూపుదిద్దుకుందని చెప్పారు స్వాతంత్ర్య పోరాట ఘట్టాలను, దేశభక్తిని, భారతీయుల ఐక్యతను జాతీయ జెండా ప్రతిభంబిస్తుందని తెలిపారు ఇటువంటి మహత్కార కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన స్థానిక ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కి ధన్యవాదాలు తెలిపి అభినందించారు అనంతరం ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ని సత్కరించారు ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగవరపు రాఘవేంద్ర, స్థానిక వైస్ చైర్మన్ లు, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలు పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## ఏపీ విద్యార్థులకు మరో శుభవార్త..

# నేడు 'ఎడెక్స్' ప్రోగ్రామ్ ప్రారంభం

- ఏపీ విద్యార్థులకు ప్రపంచ వర్సిటీ అధ్యాపకుల బోధన
- సుమారు 2 వేలకు పైగా వరల్డ్‌క్లాస్ కోర్సులు ఉచితంగా అందుబాటులోకి
- లండన్ స్కూల్ ఆఫ్ ఎకనావి?క్స్, హార్వర్డ్, ఎంఐటీ, ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి వర్సిటీల సర్టిఫికేషన్లు
- 12 లక్షల మంది విద్యార్థులకు మేలు
- నేడు ప్రారంభించనున్న సీఎం జగన్



అమరావతి: విదేశాలకు వెళ్లి చదువుకోలేని పేద, మధ్య తరగతి విద్యార్థులకు సువర్ణావకాశం కల్పిస్తోంది జగనన్న సంక్షేమ ప్రభుత్వం. ఈ క్రమంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు అంతర్జాతీయ వర్సిటీల కోర్సులను ఉచితంగా అందించేందుకు శ్రీకారం చుట్టింది. విద్యారంగంలో విప్లవాత్మక మార్పుల్లో భాగంగా ప్రముఖ ఆన్‌లైన్ కోర్సుల సంస్థ 'ఎడెక్స్'తో ఒప్పందం చేసుకుంది. శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎడెక్స్ ఆన్‌లైన్ లెర్నింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించనున్నారు... ఇప్పటికే ఎడెక్స్, ఉన్నత విద్యాశాఖ సంయుక్తంగా టీచింగ్, లెర్నింగ్ కోసం కొత్త టెక్నాలజీ, బోధన విధానాలను రూపొందించాయి. హార్వర్డ్, ఎంఐటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనావి?క్స్, కొలంబియా, న్యూయార్క్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్స్, ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ లండన్ వంటి ఎన్నో ప్రతిష్టాత్మక వర్సిటీల నుంచి వివిధ కోర్సుల్లో ఏపీ విద్యార్థులు సర్టిఫికేషన్లు సులభంగా పొందొచ్చు. తద్వారా మంచి వేతనాలతో కూడిన జాతీయ, అంతర్జాతీయ ఉద్యోగాలను సాధించేలా ప్రోత్సహిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని 12 లక్షల మందికి పైగా విద్యార్థులు వరల్డ్ క్లాస్ వర్సిటీలు, ఇతర విద్యాసంస్థలు అందించే రెండు వేలకు పైగా ఎడెక్స్ ఆన్‌లైన్ కోర్సులను, రెగ్యులర్ కోర్సులతో పాటు ఉచితంగా చదువుకోవచ్చు. అనంతరం ఎడెక్స్, అంతర్జాతీయ వర్సిటీల నుంచి సర్టిఫికెట్లు అందుకుంటారు. ఇక్కడ ప్రపంచంలోని అత్యున్నత స్థాయి విశ్వవిద్యాలయాలు, సంస్థలకు చెందిన అత్యుత్తమ అధ్యాపకులతో బోధన లభిస్తుంది. ప్రపంచంలోని శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు సామాజిక, సాంఘిక శాస్త్రాలకు సంబంధించి వివిధ సబ్జెక్టులను పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉచితంగా నేర్చుకోవచ్చు. ఈ కోర్సుల్లో ఎక్కువ వర్టికల్స్ పెట్టడం ద్వారా విద్యార్థి నచ్చిన వర్టికల్స్ చదువుకునేలా ప్రణాళిక రూపొందించింది. విదేశాలకు వెళ్లి అక్కడి మేటి కాలేజీల్లో చదువుకోలేని ఎంతో మంది విద్యార్థులకు మేలు చేకూరనుంది. కరిక్యులమ్‌లో భాగంగా ఎడెక్స్ కోర్సులకు అంతర్జాతీయ వర్సిటీలే ఆన్‌లైన్‌లో ఎగ్జామ్స్ నిర్వహించి సర్టిఫికెట్లు అందిస్తాయి. ఆ క్రెడిట్స్ మన కరిక్యులమ్‌లో భాగమవుతాయి. తద్వారా ఏపీ విద్యార్థులు గ్లోబల్ స్టూడెంట్స్‌గా ఎదుగుతారు. ప్రొఫెషనల్, సంప్రదాయ డిగ్రీ విద్యలో లోటుపాట్లను సరిచేసి స్కిల్ ఓరియెంటెడ్ కోర్సులను అందించడం ద్వారా నైపుణ్యం కలిగిన మానవ వనరుల అభివృద్ధిలో ఎడెక్స్ ఎంతో ఉపయోగపడనుంది.

# డిస్పాచ్ సెంటర్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ జి.సృజన

కర్నూలు, ఫిబ్రవరి 16:- రానున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్పాచ్ సెంటర్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ జి.సృజన పరిశీలించారు. శుక్రవారం స్థానిక సిల్వర్ జూబ్లీ కళాశాలలో ఏర్పాటు చేయనున్న కోడుమూరు, కర్నూలు ఔట్ డోర్ స్టేడియంలో ఏర్పాటు చేయనున్న కర్నూలు నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి డిస్పాచ్ సెంటర్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ జి.సృజన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మొట్టమొదటిగా ఏ సెక్టార్ పోలింగ్ కేంద్రం దూరంగా ఉంటుందో అటువంటి కేంద్రాలకు ప్రాధాన్యత క్రమంలో పోలింగ్ సామాగ్రిని అందించి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని కర్నూల్, కోడుమూరు రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. అదే విధంగా పోలింగ్ మెటీరియల్ స్ట్రాంగ్ రూమ్ నుండి తీసుకొని రావడానికి, పోలింగ్ సిబ్బందిని ఎన్నికల సామగ్రితో బస్సు ఎక్కించేందుకు గాను అవసరమైన సెక్యూరిటీ సిబ్బందిని జిల్లా ఎస్పీ గారితో మాట్లాడి ఏర్పాటు చేయించడం జరుగుతుందన్నారు.. ఎన్నికల సామాగ్రి స్ట్రాంగ్ రూమ్ లో పెట్టిన తర్వాత ఎవ్వరూ ప్రవేశించకుండా సీలింగ్ చేయాలన్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ చేసే సమయంలో ఇతరులు లోపలికి రాకుండా మెయిన్ ఎంట్రన్స్ గేట్ వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేసి కేవలం పోలింగ్ సామగ్రితో సిబ్బంది వెళ్ళే బస్సులు మాత్రమే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు సంబంధించిన పోలీసు బందోబస్తు కూడా ఉండే విధంగా ఏర్పాటు చేయిస్తామన్నారు. పోలింగ్ సామాగ్రిని త్వరితగతిన పంపిణీ చేసే దానికి ఎంత మంది మ్యాన్ పవర్ అవసరం ఉంటుందో చెక్ చేసుకోవాలని అదే విధంగా డిస్పాచ్ సెంటర్ల వద్ద టెంట్లు ఏర్పాటు చేయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ సూచించారు.. వివిధ పోలింగ్ కేంద్రాలు వివిధ రూట్ మ్యాప్ లలో ఉంటాయి కానుక, బస్సులకు రూట్ మ్యాప్ నెంబరింగ్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత రిటర్నింగ్ అధికారులకు తెలిపారు.. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకొని రావాలని కలెక్టర్ ఆర్ఓలకు సూచించారు.




# వైభవంగా రథ సప్తమి వేడుకలు



కర్నూలు ( విభారె) స్థానిక సంకల్ బాగ్ హరిహర క్షేత్రం లో శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో 7 వ రోజు రథ సప్తమి సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారికి శ్రీ సూర్య నారాయణ స్వామి వార్లకు పంచామృత అభిషేకం, విశేష అర్చనలు, ఆరోగ్యం కొరకు సూర్య నారాయణ స్వామి ప్రీత్యార్థం అరుణ హోమం నిర్వహించడం జరిగింది. సాయంత్రం శ్రీవారు సూర్య ప్రభ వాహనం పై పుర వీధుల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. సూర్య కల్చర్ ఆకాడమీ వారి విద్యార్థుల చే కూచిపూడి భరత నాట్యం లు ప్రత్యేక శోభ ను ఇచ్చింది రాత్రి వేద స్వస్తి భక్తులను ఆకట్టుకొన్నది. కార్యక్రమం లో కర్నూలు బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కల్లె చంద్రశేఖర్ శర్మ కార్యదర్శి హెచ్ కె రాజశేఖర్ రావు గౌరవ సలహాదారులు హెచ్ కె మనోహర్ రావు కార్యవర్గ సభ్యులు, కేజీ ప్రభాకర్ రావు, శివరాం ప్రసాద్, సోమనాథమూర్తి, దుర్గాప్రసాద్, కల్లె వేణుగోపాల్ శర్మ, వాయుసేన సేవాదళ్ మరియు మహిళా సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు

# రఘువీరారెడ్డి పొలిటికల్ బ్రోకర్: మంత్రి పెద్దిరెడ్డి

అనంతపురం: రఘువీరారెడ్డి పొలిటికల్ బ్రోకర్ అంటూ మండిపడ్డారు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తనపై ఎలాంటి హత్య కేసులు లేవని..రఘువీరారెడ్డి ఆరోపణలు అర్థరహితమ న్నారు. తనపై హత్య కేసులు న్నట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ మంత్రి పెద్దిరెడ్డి సవాల్ విసిరారు. సీఎం వైఎస్ జగన్ రాప్తాడు సిద్ధం సభ చరిత్రలో నిలిచిపోతుందని మంత్రి అన్నారు. రాయలసీమ జిల్లాలకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాప్తాడు సభలో పాల్గొంటాయి. మధ్యాహ్నం 1 గంటకు రాప్తాడు 'సిద్ధం' సభ ఉంటుందని మంత్రి పెద్దిరెడ్డి అన్నారు.



# సంపాదకీయం

శనివారం 17-02-2024

## మూడో స్థానానికి భారత్ ఆర్థిక వ్యవస్థ

జపాన్‌ను వెనక్కి నెట్టిన జర్మనీ.. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. గత 14 ఏళ్లుగా మూడో స్థానంలో ఉన్న జపాన్..నాలుగో స్థానానికి పడిపోయింది. ఆర్థిక మాంధ్యం ప్రభావానికి లోనవుతున్న జపాన్‌ను వెనక్కి నెట్టి జర్మనీ మూడో స్థానంలో నిలిచింది. తాజా గణాంకాల మేరకు గత సంవత్సరం జపాన్ ఆర్థిక వ్యవస్థ 1.9 శాతం జీడీపీ వృద్ధిని నమోదు చేసుకుంది. గత ఏడాది జపాన్ 4.2 ట్రిలియన్ డాలర్ల వాస్తవిక జీడీపీ నమోదు చేసుకోగా.. జర్మనీ 4.4 ట్రినియన్ డాలర్లు నమోదు చేసుకుంది. దేశంలో వృద్ధుల సంఖ్య పెరగడం, పిల్లల సంఖ్య తగ్గడం జపాన్ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. ఫలితంగా జపాన్ పోటీతత్వాన్ని, ఉత్పాదకతను కోల్పోతోందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. డాలర్‌తో పోలిస్తే యెన్ విలువ పతనం కావడంతో జపాన్ ఆర్థిక పరిస్థితి బలహీనపడింది. డాలర్‌తో పోలిస్తే జపాన్ కరెన్సీ 2022లో దాదాపు 20 శాతం క్షీణించగా, 2023లో ఏడు శాతం పడిపోయింది.ఒకప్పుడు అగ్ర రాజ్యం అమెరికా ఆర్థిక వ్యవస్థను ఛాలెంజ్ చేసిన జపాన్.. ఇప్పుడు క్రమంగా తన ప్రాభవాన్ని కోల్పోతోంది. 1990ల నుంచి జపాన్ ఆర్థిక వ్యవస్థ జోరు తగ్గింది. 2010 నాటి వరకు జపాన్ ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా చలామణి అయ్యేది. అయితే ఆ దేశాన్ని చైనా వెనక్కి నెట్టి.. రెండో స్థానాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడు చైనా ఆర్థిక వ్యవస్థ పరిణామం జపాన్ కంటే నాలుగు రెట్లు ఎక్కువగా ఉంది. ఇప్పుడు జపాన్ మరో స్థానాన్ని కోల్పోయి.. జర్మనీ కంటే దిగువున నాలుగో స్థానానికి పరిమితం అయ్యింది. యూరఫ్ దేశాల్లో జర్మనీ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తోంది. అయితే జర్మనీ ఆర్థిక పరిస్థితి కూడా ప్రస్తుతం కొన్ని ఆటుపోట్లను ఎదుర్కొంటోంది.జపాన్, జర్మనీ ఆర్థిక వ్యవస్థలు నేలచూపులు చూస్తుండగా.. భారత్ ఆర్థిక వ్యవస్థ పైపైకి దూసుకుపోతోంది. కొన్నేళ్లలో జర్మనీ, జపాన్‌లను భారత్ వెనక్కే నెట్టి.. మూడో స్థానానికి ఎగబాకే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం అమెరికా, చైనా, జర్మనీ, జపాన్‌ల తర్వాత ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉంది. జర్మనీలో ద్రవ్యోల్బణం గరిష్ట స్థాయికి చేరుకుంది. ఇంధన ధరలు ఆకాశాన్ని అంటుతుండటంతో ఆర్థిక వృద్ధి నిలిచిపోయింది. జపాన్, జర్మనీ జనాభాలో వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా.. సహజ వనరులు తగ్గుతున్నాయి. ఆ రెండు దేశాలు కార్ల ఎగుమతిలో కఠినమైన పోటీని ఎదుర్కొంటున్నారు. ఎఓఈ డేటా ప్రకారం, భారతదేశం 2026లో జపాన్‌ను, 2027లో జర్మనీని అధిగమించగలదని అంచనా. కానీ జపాన్ , జర్మనీల్లో నెలకొన్న ప్రతికూల ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా భారత్ త్వరలోనే ఈ దేశాలను అధిగమించే అవకాశం ఉందని భావిస్తున్నారు.ఫోర్బ్స్ ప్రకారం, అమెరికా ప్రస్తుతం 27.974 ట్రిలియన్ల డాలర్లతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. 18.566 ట్రిల్లియన్ డాలర్లతో చైనా రెండో స్థానంలో నిలుస్తోంది. 4.730 ట్రిల్లియన్ డాలర్లతో జర్మనీ మూడో స్థానంలో, 4.291 ట్రిల్లియన్ డాలర్లతో జపాన్ నాలుగో స్థానంలో ఉన్నాయి. భారతదేశం 4.112 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తోంది.బ్రిటన్ జనాభా దాదాపు 7 కోట్లు కాగా, అంచనాల ప్రకారం ప్రస్తుతం భారతదేశ జనాభా దాదాపు 140 కోట్లు. బ్రిటన్ కంటే భారతదేశం పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడం పెద్ద విషయం కాదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే సంపద పరంగా భారతదేశం బ్రిటన్ కంటే ఇరవై రెట్లు వెనుకబడి ఉంది."ఆర్థిక వ్యవస్థ మొత్తం పరిమాణంలో భారతదేశం బ్రిటన్‌ను అధిగమిస్తుంది. కానీ, ముఖ్యమైన విషయం ప్రజల ఆర్థిక పరిస్థితి. బ్రిటన్ తలసరి ఆదాయం ఇప్పటికీ 45,000 డాలర్లకు పైగానే ఉంది. అదే ఇండియాలో తలసరి ఆదాయం ఏడాదికి కేవలం 2,000 డాలర్లు మాత్రమే" అని సీనియర్ జర్నలిస్ట్, ఆర్థిక విశ్లేషకుడు ఎం.కె. వేణు అన్నారు.రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలను పోల్చాలంటే తలసరి ఆదాయాలను పోల్చి చూడటం సరైన విధానమని వేణు అన్నారు."ఈ విషయంలో భారతదేశం ఇప్పటికీ యూకే కన్నా చాలా వెనుకబడి ఉంది. తలసరి ఆదాయంలో భారతదేశం చాలా వెనుకబడిన దేశాల జాబితాలో ఉంది. ఈ పరిస్థితుల్లో ఆర్థిక పరంగా భారత్ బ్రిటన్‌ను అధిగమించిందని చెప్పడం సరికాదు" అన్నారు వేణు.ఇదే విషయాన్ని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రొఫెసర్, ఆర్థిక వ్యవహారాల నిపుణుడు అరుణ్ కుమార్ కూడా చెప్పారు."భారత జనాభా బ్రిటన్ జనాభా కంటే ఇరవై రెట్లు ఎక్కువ. మన జీడీపీ వారి జీడీపీతో సమానంగా ఉన్నామంటే, తలసరి ఆదాయంలో మనం 20 రెట్లు వెనకబడి ఉన్నామని అర్థం. యూకే ఆర్థిక వ్యవస్థను, భారత ఆర్థిక వ్యవస్థను పోల్చడం సరికాదు. తలసరి ఆదాయంలో మనం యూకే కన్నా చాలా వెనకబడి ఉన్నాం" అన్నారు ప్రొఫెసర్ అరుణ్ కుమార్.ఇంతకు ముందు మనకు అభివృద్ధి చెందుతున్న లేదా వెనుకబడిన దేశంగానే పేరుంది. కానీ, ఇప్పుడు భారతదేశం ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారింది. గత పదేళ్లలో లేదా 1990లలో భారతదేశం తీసుకున్న చర్యలు వాటి ప్రభావాన్ని చూపించాయి. పెరిగాయి. 9వ దశకంలో భారతదేశం దగ్గర పరిమిత నిల్వలు మాత్రమే ఉన్నాయి.

## కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తాము..



విభారె న్యూస్ ఫిబ్రవరి 16 కర్నూలు జిల్లా ప్రతినిధి. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గము నుండి పోటీ చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు కొత్తపేట మున్న, డిసిసి కార్యదర్శి అబ్దుల్ హై పోటీ చేస్తామని తెలియజేశారు. విజయవాడలోని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర రత్నభవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు సమక్షంలో కర్నూలు అసెంబ్లీకి పార్టీ టికెట్ కోసం ధరఖాస్తును సమర్పించారు. ఈ సందర్భంగా మున్న, అబ్దుల్ హై మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పిసిసి అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని, కాంగ్రెస్ పార్టీతోనే పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధితో పాటు కర్నూలు నియోజక వర్గం అభివృద్ధి కూడా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కోసం ముందుకు వస్తుందని, రాష్ట్ర ప్రజలు తమ కోసం తమ బిడ్డల భవిష్యత్తు కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీనీ ఆదరిస్తారనీ పేర్కొన్నారు.

## ఏపీపీఎస్సీ కమిషన్ మెంబర్ పదవికి శివరాం సిద్ధం





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 16–ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెంబర్ పదవికి సిద్ధం శివరాం వన్నెతీసుకురావాలని నంద్యాల శాసన సభ్యులు శిల్పారవిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష కోరారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధం శివరాంను ఏపీపీఎస్సీ మెంబర్గా ఎంపిక చేయడం జరిగింది. శుక్రవారం స్థానిక మున్సిపల్ టౌన్ హాల్ నందు సిద్ధం శివరాంకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమానికి ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డా.రవికృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు, వైఎస్సార్సీపీ నాయకులు, బలిజ సంఘం ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, వివిధ రంగాలలోని ప్రముఖులు, అభిమానులు, బందుమిత్రులు, శ్రేయోభిలాషులు, ఆత్మీయులు హాజరై సిద్ధం శివరాంను ఘనంగా సన్మానించారు. ముందుగా సన్మానగ్రహీత శివరాంను, ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డిని వేదపండితులు సన్మానించి ఆశీర్వచనం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నంద్యాల నియోజకవర్గం నుండి ఏపీపీఎస్సీ కమిషన్ సభ్యునిగా సిద్ధం శివరాం ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ముఖ్యమంత్రి అందించిన ఈ అత్యున్నత పదవికి వన్నెతీసుకురావాలని కోరారు. ఇదే నంద్యాల నుండి గతంలో డా. నౌమాన్ ఒకసారి సభ్యుడిగా, అనంతరం చైర్మన్ గా పదవీబాధ్యతలను చేపట్టారని అన్నారు ,. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పీపీ మధుసూధన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ విజయశేఖరరెడ్డి, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, నంద్యాల ఎంపీపీ శెట్టి ప్రభాకర్, గోస్పాడు ఎంపీపీ సైమన్, మాజీ మున్సిపల్ చైర్మన్ కైపారాముడు, రాష్ట్ర కాపు జేఏసీ ప్రతినిధి బాలీశ్వరయ్య, కాపు సంఘం నాయకులు వర్ధంశెట్టి రాజారాం, రెడ్డి సంఘం అధ్యక్షుడు ఆర్వీ సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగన్న, మాజీ జెడ్పీటీసీ సూర్యనారాయణరెడ్డి, డా. రాకేష్ రెడ్డి, నెరవాటి సత్యనారాయణ, కాపు సంఘం నాయకులు జగన్ ప్రసాద్, చిమ్మారవి, శాంతిరాంప్రసాద్, రామసుబ్బారెడ్డి, రాజశేఖర్, రాజగోపాల్, మద్దులు, కైలాస్నాథ్, సోమశేఖరరెడ్డి, ప్రతాప్ రెడ్డి, గోపాల్ రెడ్డి , శ్రీరాములు, కృష్ణమోహన్, మల్లికార్జున, దండె బొజ్జయ్య, బింగుమళ్ల శ్యాం, ఖండే శ్యాంసుందర్, రామచంద్రుడు, సుధాకర్, పూల శ్రీను, పార్థసారధి, విజయభాస్కర్, రమణ, వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు, శంకరయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి సేవాదళ్ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా సుద్దుల కృష్ణుడు.



రాష్ట్రజలవనరులసలహాదారు గంగు ల ప్రభాకర్ రెడ్డికి పూలమా లవేసి కృతజ్ఞతలుతెలియజేస్తున్న వైసిపి సేవాదళ్‌సెల్‌రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సుద్దుల కృష్ణుడు కుటుంబ సభ్యులు.

ఆళ్ళగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 16 విభారె న్యూస్ :– మండలంలోని నరసాపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు సుద్దుల కృష్ణుడు వైఎస్ఆర్సిపి రాష్ట్ర సేవాదళ్ సెల్ జాయింట్ సెక్రటరీగా ఎంపికయ్యారు. శుక్రవారంఎంపికైన ఆయనను పలువురు వైసిపి నాయకులు ,కార్యకర్తలు, స్నేహితులు, అభిమానులు, గ్రామస్తులు అభినందించారు. తనను వైసిపి రాష్ట్ర సేవాదళ్ సెల్ జాయింట్ సెక్రటరీగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బ్రీజేంద్రారెడ్డి నీ వారి స్వగృహంలో కుటుంబ సభ్యులు అభిమానులతో స్వయంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ లో మరమ్మతులు...




విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :– ఫిబ్రవరి 16 శనివారం17.2.24 డోన్ 132కేవీ సబ్ స్టేషన్ నందు మరమ్మతులు కారణంగా డోన్ పట్టణం లోని ఇండస్ట్రియల్, పేరంటాల అమ్మ గుడి సబ్ స్టేషన్ల తోపాటు మండల పరిధిలోని సబ్ స్టేషన్ లో కొత్తపల్లె, మల్యాల, దేవరబండ,గుండాల, జగదుర్తి, కొచ్చేరువు, సబ్ స్టేషన్ లతోపాటు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలతో పాటు బేతంచెర్ల మండలంలోని రంగాపురం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు కూడా ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు కరెంటు ఉండదని ఏఈ నాగేశ్వర రెడ్డి తెలియజేశారు అలాగే అగ్రికల్చర్ కి ఇవ్వాల్సిన కరెంట్ ఉదయం 6 నుండి 10 వరకు సాయంకాలం 2 గంటల నుండి 5 గంటల వరకు ఉంటుందని ఆయన తెలియజేశారు

## రథసప్తమి సందర్భంగా శ్రీ నీలకంఠేశ్వరస్వామి మహా రథమునకు విశేష పూజలు











విభారె న్యూస్ ఫిబ్రవరి 16 ఎమ్మిగనూరు..రథసప్తమి సందర్భంగా శుక్రవారం రోజు శ్రీ స్వామి వారి మహారతథమునకు, పుష్పరతథమునకు , ప్రభావలి రథమునకు వంశపారంపర్య ధర్మకర్త శ్రీ నీలకంఠప్ప నాగరాజు నీల మురళీధర్ చే పూజలు జరిపించడం జరిగినది. ఇందులో ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్స్ మాచాని జగదీష్, శివ శంకర్, శివ కేశవ ,దేవస్థానము సభ్యులు గడిగే మోహన్ ,ఉపేంద్ర, సరళ సురేష్ ,యం సత్య, తిమ్మరాజు,మల్లారి శేఖర్, బాలాజీ శీన, సల్వాజీ ఈరన్న మొదలగువారు పాల్గొన్నారు.స్వామి వీరయ్య చే పూజ నిర్వహించడం జరిగినది.

## పలు వివాహ వేడుకలకు హాజరైన సుబ్బారెడ్డి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :– ఫిబ్రవరి 16 ప్యాపిలి మండలం, ఎన్.రంగాపురం గ్రామంలో మాన్ దొడ్డి గ్రామానికి చెందిన బాలయ్య కుమార్తె వివాహమునకు హాజరై అనంతరంకర్నూలులో యు బి ఆర్ సి ఫంక్షన్ హాల్ అంబల ప్రభాకర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలలో పాల్గొని రాములకోట గ్రామంలో ఆర్.ఎస్.రంగాపురం గ్రామానికి చెందిన గజ్జల గోపాల్ కుమార్తె వివాహమునకు హాజరైన వధూవరులను ఆశీర్వదించిన డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

## స్థానికేతరుల పాలనను తరిమికొడదాం

### టిడిపి నంద్యాల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 16–గత 20 ఏళ్లుగా వ్యాపారస్తులను పట్టి పీడిస్తున్న స్థానికేతరుల పాలనను తరిమికొడదా మని టిడిపి నంద్యాల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ పిలుపునిచ్చారు. నంద్యాల పప్పులబట్టి బజార్ నందు "వ్యాపారికి భరోసా – ఫరూక్ హమేషా" కార్యక్రమంలో పాల్గొన్న ఫిరోజ్ ప్రతి షాపు వద్దకు వెళ్లి వ్యాపారస్తులను ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులందరూ ఈ సండే ఎమ్మెల్యే కుటుంబ పాలనలో వారు పడుతున్న ఇబ్బందులను ఫిరోజ్ గారికి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఫిరోజ్ వారి సమస్యలన్నీ విని మీ అందరికి అండగా నేనుంటానని భరోసా ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో నంద్యాల తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నిలిచిన ఫరూక్ కు మీ సంపూర్ణ మద్దతు తెలియాజేయాలని అభ్యర్థించారు. వీరి వెంట మాజీ కౌన్సిలర్లు మిద్దె హుసేని, రవికుమార్, బిసి సంఘ నాయకులు సురేష్, కొమ్ము హరి, ఖాదర్, సర్దార్, అఫజల్, అలీ తదితరులు పాల్గొన్నారు.

## అరసవల్లి ఆలయంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

శ్రీకాకుళం ,కలియుగ ప్రత్యక్ష దైవం.. దేశం లోనే పూజలు జరిగే ఏకైక సూర్య దేవాలయం శ్రీకాకుళం జిల్లా అరసవల్లి సూర్య దేవాలయం లో రథసప్తమి వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఆదిత్యుడి సూర్యజయంతి సందర్భంగా భక్తులు తండోపతండాలుగా దర్శనానికి పోటెత్తారు..సూర్యుని పుట్టిన రోజైన రథసప్తమి నాడు అరసవల్లి సుర్యదేవునికి విశేష పూజలు జరిగాయి. ముందుగా విశాఖ శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మనందేంద్ర సరస్వతి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ఉత్సవానికి అంకురార్పణ చేశారు. . వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి సూర్యజయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అనంతరం పన్నెండు గంటల అయిదు నిమిషాల నుండి క్షీరాభిషేకం ప్రారంభం అయింది. పాలు, పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలుతో స్వామివారికి విశేష అభిషేకాలు జరిగాయి. ఉదయం అయిదు గంటల నుండి భక్తులకు స్వామి వారి నిజరూప దర్శనం ప్రారంభం అయింది. దేశం నలుమూలల నుండి తరలి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ నిజరూప దర్శనం సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగనుంది. రథసప్తమి, సూర్యజయంతి సందర్భంగా స్వామి వారికి విశేష పుష్పమాల అలంకరణ సేవ, విశేష అర్చన, నీరాజనం వంటి పూజలను నిర్వహించనున్నారు. స్వామి వారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. లక్షలాది మంది భక్తులు అరసవల్లి సూర్యభగవానుడి నిజరూప దర్శనం చూసి పులకించిపోయారు.. ఏడాదికి ఒక్కసారి మాత్రమే సూర్య జయంతి నాడు ఈ మహా దర్శనం లభించనుండటంతో భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులు, ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు రావు,ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్వామి వారిని దర్శించుకున్నారు..

## వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవం

అవనిగడ్డ ,మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి రథోత్సవం వైభవంగా ప్రారంభమైంది. స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడు రోజులుగా భక్తులతో పోటెత్తింది సుబ్రహ్మణ్య క్షేత్రం. మోపిదేవి పురవీధుల్లో అమ్మవార్లతో కలసి రథం పై గ్రామోత్సవంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారు ఊరేగారు. రథోత్సవాన్ని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు దంపతులు, డీఎస్పీ మురళీధర్, ఆలయ ఏసీ నల్లం సూర్య చక్రధరరావు ప్రారంభించారుర

## ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన అమలాపురం టీడీపీ నేత ఆనందరావు

అమలాపురం ,రథసప్తమి పురస్కరించుకుని ఎన్నికల ప్రచారం అమలాపురం టీడీపీ ఇంచార్జి అయితబత్తుల ఆనందరావు ప్రారంభించారు. ఇందుకోసం అయన తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచార రథం సిద్ధం చేసారు. రథసప్తమి సందర్భంగా అయినవిల్లి విగ్నేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి టీడీపీ ఇంఛార్జి అయితాబత్తుల ఆనందరావు తీసుకెళుతున్నారు. గత రెండు ఎన్నికల నుండి ఎన్నికలకు సెంటిమెంట్ గా రథసప్తమి రోజున ప్రచార రథాన్ని ప్రారంభించి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.

# జనసేనలోకి డీకే ఫ్యామిలీ

తిరుపతి, ఫిబ్రవరి 16, చిత్తూరు జిల్లా రాజకీయాల్లో ఆ ఫ్యామిలీకి ఎంతో ప్రాధాన్యత ఉంది. అయితే ఇప్పుడు అదే ఫ్యామిలీలో మూడు ముక్కలాట నడుస్తోంది. కొడుకు వైసీపీతో, కూతురు టీడీపీతో, ఇక మనవరాలికి జనసేనతో దోస్తీ ఏర్పడింది. ఇలా ఒక్కొక్కరు ఒక్కో పార్టీతో అంటకాగడంతో అనుచరుల్లో అయోమయం ఏర్పడింది. రాజకీయాల్లో కీలక నేతగా రాణించిన ఆ పెద్దాయన ఫ్యామిలీలో తెరకెక్కిన పొలిటికల్ డ్రామా జిల్లాలో ఇప్పుడు చర్చగా మారింది. డీకే ఆదికేశవులు. పారిశ్రామిక వేత్తగా, చిత్తూరు ఎంపీగా, టీటీడీ చైర్మన్?గా పనిచేసిన రాజకీయ అనుభవం ఆయనది. అంతేకాదు ఏఐసీసీ కోశాధికారిగా దేశ, రాష్ట్ర రాజకీయాల్లో ఆయనదో ప్రత్యేకం. ఆర్థికంగానే కాదు సామాజికవర్గంలోనూ ఆయనకు అగ్రస్థానమే. ప్రముఖ పారిశ్రామికవేత్త విజయ్ మాల్యాకు అత్యంత సన్నిహితుడే కాదు వ్యాపార భాగస్వామిగా పేరుంది. బలిజ సామాజిక వర్గంలో ఆయన ఒక కీల నేత. ఆదికేశవులే కాదు ఆయన భార్య డీకే సత్యప్రభ కూడా చిత్తూరు ఎమ్మెల్యేగా జిల్లా రాజకీయాల్లో కీలకంగా రాణించారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందింది. డీకే ఆదికేశవులు, ఆయన భార్య సత్య ప్రభ ఇద్దరూ మరణించాక ఆ ఫ్యామిలీ వారసత్వం ఇప్పుడు పొలిటికల్?గా రాణించే ప్రయత్నం చేస్తోంది. రాష్ట్రంలో ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో మాజీ ఎంపీ డీకే ఆదికేశవులు కుటుంబంలో పొలిటికల్ డ్రామాకు తెర తీసింది. ఒక్కొక్కరు ఒక్కో పార్టీలో కనిపిస్తున్న పరిస్తితి ఏర్పడింది.డీకే ఆదికేశవులు కొడుకు డీఏ శ్రీనివాస్

### ఆ కుటుంబంలోనే అన్ని పార్టీలు

రాజకీయంగా క్రియాశీలకం అవుతున్నట్లు గత జనవరి 1న చిత్తూరులో అందరికీ విందు ఇచ్చి హడావుడి చేశారు. గత కొద్ది కాలంగా వైసీపీతో టచ్?లో ఉన్నారు డీఏ శ్రీనివాస్. ఈ సమయంలోనే ఆదికేశవులు కూతురు తేజస్విని టీడీపీ అధినేత చంద్రబాబుతో కలిసి రా కదలిరా సభ వేదికపై దర్శనమిచ్చారు. ఇక మధ్యలో ఆదికేశవులు మనవరాలు.. తేజస్విని కూతురు చైతన్య ఇప్పటికే జనసేనలో చేరారు. చిత్తూరు జనసేన అభ్యర్థి తానేనని చెప్పుకొంటున్న చైతన్య ఆ నియోజకవర్గంలో హడావిడి చేస్తున్నారు. ఇలా చిత్తూరు జిల్లా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన డీకే కుటుంబం ఇప్పుడు ఒక్కొక్కరు ఒక్కో పార్టీ కండువాలతో కనిపించడం గందరగోళానికి అవకాశం ఇచ్చింది. అసలు డీకే ఫ్యామిలీలో ఎవరు ఏ పార్టీలో కొనసాగుతారు, ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారు, అసలు పోటీ చేస్తారా లేదా అనే అయోమయం అనుచరుల్లో నెలకొంది. ఈ నెల 6న గంగాధర నెల్లూరులో టీడీపీ నిర్వహించిన రా కదలిరా సభలో అదికేశవులు కూతురు తేజస్విని పాల్గొన్నారు. చంద్రబాబుతో కాసేపు కూర్చొని మాట్లాడటంతో క్యాడర్?లో పెద్ద చర్చకే దారి తీసింది. చంద్రబాబుతో కలిసి వేదికపై తేజస్విని చేసిన హడావుడి చూస్తే ఆమెకే చిత్తూరు టీడీపీ టికెట్ అని పార్టీ కేడర్ చర్చించుకుంటోంది. తేజస్విని చిత్తూరు టికెట్?ను ఆశించే.. చంద్రబాబును కలిశారని టాక్ వినిపిస్తోంది.ఇక కొడుకు టీఎస్ శ్రీనివాస్ అన్ని పార్టీలతోనూ టచ్?లో ఉన్నట్టు ప్రచారం జోరుగా సాగుతోంది. గత కొన్నేళ్లుగా వైసీపీతో డిఏ శ్రీనివాస్ క్లోజ్?గా ఉంటున్నారు. గత కొద్ది నెలలుగా చిత్తూరులో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్న డీఏ శ్రీనివాస్ వచ్చే ఎన్నికల్లో బరిలో ఉంటానని కూడా ప్రకటించారు. చిత్తూరుకు వచ్చినప్పుడు టీడీపీ నేతలతో టచ్?లో ఉన్న డీఏ శ్రీనివాస్ జనవరి 1న విందుకు తెలుగుదేశం నేతలకు ప్రియారిటి ఇచ్చారు. దీంతో డీఏ శ్రీనివాస్ టీడీపీ ? జనసేన ఉమ్మడి అభ్యర్థిగా పోటీలో ఉంటారన్న ప్రచారం కూడా జరిగింది. అయితే డిఏ శ్రీనివాస్ వైసీపీ పెద్దలతోనే అత్యంత సన్నిహితంగా గత కొన్నేళ్లుగా ఉంటున్నారు. జిల్లాకు చెందిన మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్?తో పాటు చిత్తూరు వైసీపీ ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులుతో సన్నిహితంగా ఉంటున్నారు. గతంలో మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్?తో వెళ్లి సీఎం జగన్?ను కూడా కలిసిన డీఏ శ్రీనివాస్.. వైసీపీ వైపు మొగ్గు చూపుతున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే ఇప్పుడు డీఏ శ్రీనివాస్ పొలిటికల్?గా మౌనం పాటిస్తుండగా ఆయన మేనకోడలు, డీకే ఆదికేశవులు మనవరాలు చైతన్య హడావుడి చేస్తున్నారు. ఈ మధ్యనే పవన్ కళ్యాణ్?తో కలిసి జనసేన పార్టీలో చేరిన చైతన్య.. చిత్తూరు జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి తానేనని చెప్పుకుంటున్నారు. ఆ పార్టీ కేడర్?తో సమావేశమవుతున్న చైతన్య.. నాగబాబు, నాదెండ్ల మనోహర్?ను కలిశారు. ఇలా ఒక్కొక్కరు ఒక్కో పార్టీ కండువాతో కనిపిస్తుండడం ఆదికేశవులు ఫ్యామిలీ అనుచరులకు అంతుపట్టని రాజకీయవ్యూహంగా మారింది. అసలు డీకే ఫ్యామిలీ చిత్తూరు పాలిటిక్స్?లో యాక్టివ్?గా మారబోతోందా లేదా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోతోంది.

# ఎచ్చెర్లలో వేడెక్కిన రాజకీయం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 16, శ్రీకాకుళం జిల్లాలోని మరో కీలక నియోజకవర్గం ఎచ్చెర్ల. పరిశ్రమల ఖిల్లాగా పేరుగాంచిన ఈ నియోజకవర్గంలో గెలుపు ఎప్పుడూ ప్రధాన పార్టీలకు అత్యంత ప్రతిష్టాత్మకం. సార్వత్రిక ఎన్నికలు, ఉప ఎన్నికలతో కలిపి ఇక్కడ 18 సార్లు ఎన్నికలు జరిగాయి. ఈ నియోజకవర్గంలో 1,93,461 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 96,411 మంది పురుష ఓటర్లు, 97,034 మంది మహిళ ఓటర్లు ఉన్నారు. ఈ నియోజకవర్గం ఏర్పాటైన దగ్గర నుంచి ఇప్పటి వరకు ఆరుసార్లు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా, టీడీపీ మరో ఆరుసార్లు విజయం సాధించింది. ప్రస్తుతం ఇక్కడ ఎమ్మెల్యేగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన గొర్లె కిరణ్ కుమార్ వ్యవహరిస్తున్నారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఇప్పటి వరకు సాధారణ, ఉప ఎన్నికలతో కలిపి 18 జరిగాయి. 1962లో జరిగిన తొలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన కె పున్నయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1964లో జరిగిన ఎన్నికల్లో కె నరసయ్య కాంగ్రెస్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన కె నారాయణపై 7242 ఓట్ల తేడాతో ఆయన విజయం సాధించారు. 1967లో జరిగిన ఎన్నికల్లో ఈ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన సి సత్యనారాయణ తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఎల్ లక్ష్మణదాస్‌పై 3065 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1972లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఎల్ లక్ష్మణదాస్ తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన అక్కయ్యనాయుడిపై 4419 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1978లో జరిగిన ఎన్నికల్లో జనతా పార్టీ నుంచి పోటీ చేసిన కె నరసయ్య విజయాన్ని దక్కించుకున్నారు. కాంగ్రెస్ నుంచి బరిలోకి దిగిన 9791 ఓట్ల తేడాతో బి నరసింహులపై విజయం సాధించారు. 1983లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన కె ప్రతిభా భారతిపై కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన వెస్ నారాయణపై 25,152 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1985లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన కె ప్రతిభా భారతిపై మరోసారి విజయం సాధించారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన సి విజయలక్ష్మిపై 26,947 ఓట్ల తేడాతో విజయం దక్కించుకున్నారు. 1994లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన కె ప్రతభా భారతిపై కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన కె మురళీ మోహన్‌పై 10,794 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 2004లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన కె మురళీమోహన్ తన సమీప ప్రత్యర్థి టీడీపీ నుంచి పోటీ చేసిన ప్రతిభా భారతిపై 5689 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన మీసాల నీలకంఠం నాయుడు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి టీడీపీ నుంచి పోటీ చేసిన ఎస్ సూర్యనారాయణరెడ్డిపై 15,015 ఓట్ల తేడాతో విజయం సాధించారు.

2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన కె కళా వెంకటరావు ఇక్కడి నుంచి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి వైఎస్ఆర్‌సీపీ నుంచి పోటీ చేసిన 4741 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2019లో జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి చేసిన గొర్లె కిరణ్ కుమార్ ఇక్కడ విజయాన్ని దక్కించుకున్నారు. తన సమీప ప్రత్యర్థి టీడీపీ నుంచి పోటీ చేసిన 18,711 ఓట్ల తేడాతో విజయాన్ని నమోదు చేశారు. ఎచ్చెర్ల అసెంబ్లీ స్థానంలో ఇప్పటి వరకు 18 సార్లు ఎన్నికలు జరిగాయి. ఆయా ఎన్నికల్లో ఆరుసార్లు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించగా, ఆరుసార్లు టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. తొలి రెండు ఎన్నికల్లో కె నరసయ్య కాంగ్రెస్ నుంచి విజయం సాధించారు. టీడీపీ నుంచి పోటీ చేసిన కె ప్రతిభా భారతి ఈ నియోజకవర్గం నుంచి వరుసగా ఐదుసార్లు విజయం సాధించారు. 1983 నుంచి 1999 వరకు జరిగిన ప్రతి ఎన్నికల్లోనూ ఆమె విజయాన్ని నమోదు చేశారు. గతంలో స్పీకర్‌గా ఈమె పని చేశారు. 2014లో జరిగిన ఎన్నికల్లో ఇక్కడ నుంచి విజయం సాధించిన కళా వెంకటరావు మంత్రిగా పని చేశారు. ప్రస్తుతం సిటింగ్ ఎమ్మెల్యేగా వైసీపీకి చెందిన గొర్లె కిరణ్ కుమార్ విజయం సాధించారు. రానున్న ఎన్నికల్లో ఇక్కడ ఏ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది.

## గోపాలపురంలో హోరా హోరి

ఏలూరు, ఫిబ్రవరి 16, గోపాలపురం నియోజకవర్గం.. పశ్చిమగోదావరి జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఒకటి. రాజమండ్రి లోకసభ నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. ఇది ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం. ఈ నియోజకవర్గం మొత్తం ఓటర్లు 2 లక్షల 41 వేల 884. వీటిలో పురుషులు లక్షా 18వేల 864 మంది. మహిళా ఓట్లు లక్షా 23వేల 13. గోపాలపురం నియోకవర్గానికి ఇప్పటి వరకు 12 సార్లు ఎన్నికలు జరిగాయి. అందులో టీడీపీ ఏడు సార్లు, కాంగ్రెస్ నాలుగు సార్లు విజయం సాధించాయి. ఒకసారి స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. గత ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో ఎవరెవరు గెలిచారు. ఎన్ని ఓట్లతో గెలిచారు. ఈసారి ఎన్నికల్లో ఎవరి సత్తా ఎంతా. అనేది ఒక్కసారి చూద్దం.గత ఎన్నికలు.. అంటే 2019 ఎన్నికల్లో... గోపాలపురం నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన తలారి వెంకట్రావు విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి, టీడీపీ అభ్యర్థి అయిన ముప్పిడి వెంకటేశ్వరరావుపై 37వేల 461 ఓట్ల మెజారిటీ సాధించారు తలారి వెంకట్రావు. అంతుకుముందు ఎన్నికలు.. అంటే.. 2014 ఎన్నికల్లో ఇక్కడి నుంచి టీడీపీ తరపున బరిలో నిలిచిన ఎం. వెంకటేశ్వరరావుకు గెలిచారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెంకటరావుపై 11వేల 541 ఓట్ల మెజార్టీ సాధించారు టీడీపీ అభ్యర్థి వెంకటేశ్వరరావు. వెంకటరావుకు 83వేల 759 ఓట్లు పోలయ్యాయి.2009 ఎన్నికల్లో... గోపాలపురం నుంచి టీడీపీ తరపున తానేటి వనిత గెలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి తిరుపల్లి ఉషపై 14వేల 653 ఓట్ల మెజార్టీతో గెలిచారు తానేటి వనిత. ఇక.. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో గోపాలపురం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మద్దల సునీత గెలిచారు. తన సమీప ప్రత్యర్థి టీడీపీ (తెలుగుదేశం పార్టీ) అభ్యర్థి కొప్పక అబ్బులుపై 7వేల 622 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. సునీతకు 67వేల 500 ఓట్లు రాగా... అబ్బులుకు 59వేల 878 ఓట్లు లభించాయి. 1994, 1999లో టీడీపీ తరపున రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు జొన్నకూటి బాబాజీరావు. ఆ తర్వాత పరిణామాలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇక.. 1999లో కాంగ్రెస్ అభ్యర్థి మద్దాల సునీతపై 2వేల 986 ఓట్ల మెజార్టీతో గెలిచారు. 1994లో కాంగ్రెస్ అభ్యర్థి కె.వివేకానందపై 39వేల 460 ఓట్ల మెజార్టీతో గెలిచారు టీడీపీ అభ్యర్థి జె.బాబాజీరావు. 1983, 1985, 1989లో టీడీపీ తరపున వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు కారుపాటి వివేకానంద. ఎన్టీఆర్ హయాంలో మంత్రిగా పని చేశారు. 1978లో కాంగ్రెస్ అభ్యర్థి దాసరి సరోజని దేవి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇక.. 1972లో ఇండిపెండ్ అభ్యర్థి ఎస్. వెంకట్రావు, 1962, 1967లో వరుస రెండుసార్లు కాంగ్రెస్ అభ్యర్థి టి.వీరరాఘవులు ఎమ్మెల్యేగా గెలిచారు.2024 ఎన్నికల కోసం... నియోజకవర్గాల్లో మార్పులు-చేర్పులు చేపట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ... గోపాలపురం నియోజకవర్గ ఇంఛార్జ్‌గా తానేటి వనితను నియమించింది. ఆమె... 1994, 1999లో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జొన్నకూటి బాబాజీరావు కుమార్తె. 2009 ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత 2012లో టీడీపీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం జగన్ కేబినెట్‌లో మంత్రిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014లో టీడీపీ అభ్యర్థి వెంకటేశ్వరరావు చేతిలో ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో కొవ్వూరు నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచారు. 2024 ఎన్నికల్లో మళ్లీ గోపాలపురం నియోజకవర్గానికి ఇంఛార్జ్‌గా వచ్చారు తానేటి వనిత. తండ్రి నాటి నుంచి నియోజకవర్గ ప్రజలతో ఆమెకు ఉన్న అనుబంధం... వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా కలిసొస్తుందని వైఎస్ఆర్‌సీపీ అధిష్టానం భావిస్తోంది. నియోజకవర్గంలో వనిత కుటుంబానికి ఉన్న ఆదరణ దృష్ట్యా... బలమైన అభ్యర్థిని నిలబెట్టేందుకు టీడీపీ కూడా ప్రయత్నిస్తోంది.

# ప్రభాకర చౌదరికి కోటి ఆశలు



అనంతపురం, ఫిబ్రవరి 16, యన టీడీపీ లో సీనియర్ నేత. ఒకసారి మునిసిపల్ చైర్మన్ గా.. ఒకసారి ఎమ్మెల్యే గా గెలుపొందారు. మరోసారి ఎలాగైనా గెలవాలని పట్టుదలగా ఉన్నారు. ఆయన మరెవరో కాదు వైకుంఠం ప్రభాకర్ చౌదరి. అనంతపురం జిల్లా అంటేనే తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని పేరు. అలాంటి జిల్లా కేంద్రంలో బలమైన నేతగా ప్రభాకర్ చౌదరి ఉన్నారు. గతంలో అనంతపురం మునిసిపల్ చైర్మన్ గా.. ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014 ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా టీడీపీకి బాగా కలిసొచ్చింది. 2019 ఎన్నికలల్లో జగన్ ఒక్క ఛాన్స్ మాత్రం బాగా పనిచేసింది. దీనితో అనంతపురం జిల్లా ఒక్కసారి గా సీన్ మారింది. అక్కడ వైసీపీ పాగా వేసింది. మొత్తం ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 సీట్లు ఉంటే వైసీపీ 12 సీట్లు, టీడీపీ 2 సీట్లు మాత్రమే గెలుచుకుంది. అయినప్పటికీ జిల్లా టీడిపిలో క్యాడర్ అలాగే ఉన్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా అధినేత చంద్రబాబు నాయుడు సీట్ల కేటాయింపు ఇప్పటివరకు చేపట్టకపోవడంతో ఇటు కార్యకర్తల్లో అటు నేతల్లో టెన్షన్ నెలకొంది. టికెట్ కేటాయింపులు లేట్ అవుతున్న కొద్దీ కొత్త నేతలు పేర్లు వస్తున్నాయి. ఓ సందర్భంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి అనంతపురం అర్బన్ లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటి చేస్తే నా భుజాలపై గెలిపిస్తా అంటూ సంచలన వ్యాఖ్యలు చేసి.. జనసైనికులను సైతం తనవైపు తిప్పుకున్నారు. ప్రభాకర్ చౌదరి కి అనంతపురం అర్బన్ లో కొంచెం పాజిటివ్ వేవ్ ఉంది. ఆయన హయాంలో రోడ్లు, డ్రైనేజ్, పార్క్ లు, ఓపెన్ జిమ్ లు ఇలా చాలా ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నా.. ఎప్పుడు ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండటం ఆయనకు ప్లస్ పాయింట్. టిడిపి - జనసేన పార్టీలు పొత్తు లోనున్నాయి. మరో వైపు ఎన్నికలు సమీపిస్తూడటంతో.. అనంత అర్బన్ టికెట్ ఆశిస్తున్నా నేతలు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తువస్తున్నారు. తెలుగుదేశం పార్టీ మిత్ర పక్షం జనసేన నుంచి కూడా అర్బన్ టికెట్ ఆశిస్తోంది. 2019 ఎన్నికల్లో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా వైసిపి నేత అనంత వెంకట్రామిరెడ్డి గెలుపొంది ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఆ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన ప్రభాకర్ చౌదరి రెండేళ్ల వరకు సైలెంట్ గానే ఉన్నారు. వైసీపీ ప్రభుత్వ చర్యలు ప్రజా వ్యతిరేకమని ప్రచారం చేస్తూనే.. మరోవైపు పార్టీ ఆదేశించిన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అనంతపురం అర్బన్ ప్రజలకు మరింత చేరువయ్యారు. సమస్యలు తెలుసుకునేందుకు పట్టణం మొత్తం పాదయాత్ర చేశారు. రాష్ట్రానికి ఇదేం కర్మ, బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, బస్సు యాత్ర, యువగళం పాదయాత్ర వంటి కార్యక్రమాలన్ని విజయవంతంగా నిర్వహించారు. పార్టీ అప్పగించే పనుల్ని విజయవంతంగా నిర్వహించడం ప్రభాకర్ చౌదరికి కలిసివచ్చే అంశాలు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో బలిజలు ఎక్కువగా ఉండటంతో జనసేన నేతలు అర్బన్ టికెట్ ఆశిస్తున్నారు. గతంలోనూ పవన్ కళ్యాణ్ అనంతపురం నుంచి పోటీ చేస్తే తన భుజస్కందాలపై వేసుకొని పవన్ కళ్యాణ్ ను గెలిపిస్తానంటూ ప్రభాకర్ చౌదరి సంచలన వ్యాఖ్యలు చేశారు. పొత్తులో భాగంగా సీట్లు ఇంకా ప్రకటించకపోవడంతో జనసేనకే అనంతపురం అర్బన్ టికెట్ ఇస్తారని ప్రచారం చేస్తున్నప్పటికీ.. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోవాలంటే రాష్ట్రంలోని ప్రతి ఎమ్మెల్యే సీటు అవసరమే అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని నిలువరించేందుకు టిడిపి, జనసేన కూటమి ఏ ఒక్క అవకాశాన్ని కూడా చేజారనీయకుండా చూసుకుంటుంది. దాంట్లో భాగంగానే అనంతపురం అర్బన్ లో ప్రభాకర్ చౌదరికే టికెట్ ఇస్తే తప్పకుండా గెలుస్తాడని పవన్ కళ్యాణ్ కూడా గతంలో ధీమా వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఈనెల 16 నుంచి అనంతపురం నగరంలో తన ప్రచార కార్యక్రమాలను సైతం చేయడానికి సిద్ధమయ్యారు. దీంతో అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థిగా వైకుంఠం ప్రభాకర్ చౌదరి అని స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి.

## కాంగ్రెస్ లో కనీసం గౌరవం దక్కలేదా

విజయవాడ, ఫిబ్రవరి 16, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు పార్టీ అధినాయకత్వం షాక్ ఇచ్చినట్లే కనపడుతుంది. ఆమెను రాజ్యసభకు పంపుతామని చెప్పినట్లు వార్తలు వచ్చాయి. అందులోనూ ప్రధానంగా కర్ణాటక నుంచి రాజ్యసభకు వైఎస్ షర్మిలను పంపుతారని అన్నారు. అందుకే తెలంగాణలో తాను స్థాపించిన పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారంటారు. కానీ కాంగ్రెస్ హైకమాండ్ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమించి అంతటితో సరిపెట్టుకున్నట్లే కనిపిస్తుంది. ఎందుకంటే ప్రకటించిన జాబితాలో ఆమె పేరు లేదు. పార్లమెంటు ఎన్నికల్లో గెలిచేందుకు డీకేతో జరిగిన చర్చల్లో.... తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలు రెండు ఉన్నా ఆమెకు స్థానం ఇవ్వరు. ముందు నుంచి కర్ణాటక నుంచి వైఎస్ షర్మిలను రాజ్యసభకు పంపాలన్న యోచనలో పార్టీ అధినాయకత్వం ఉన్నట్లు ప్రచారం జరిగింది. వైఎస్ షర్మిల కూడా ప్రత్యక్ష ఎన్నికలలో కాకుండా పెద్దల సభకు వెళ్లాలని నిర్ణయించుకున్నారన్న వార్తలు వచ్చాయి. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ తో గతంలో వైఎస్ షర్మిల జరిపిన చర్చలలో కర్ణాటక నుంచి రాజ్యసభకు ఆమెను పంపే ప్రతిపాదన కూడా వచ్చిందన్నారు.

# డ్రైవర్ల మెడకు ఉరితాడు లాంటి హిట్ అండ్ రన్ చట్టం రద్దు చేయాలి...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 16 రవాణా రంగ కార్మికులపై బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ,దోపిడీ విధానాలను నిరసిస్తూ ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపులో భాగంగా డోన్ పట్టణంలో మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం నుండి రైల్వే గేట్లు,కంబాలపాడు సర్కిల్ మీదుగా వందలాది మంది కార్మికులతో ర్యాలీగా పాత బస్టాండు చేరుకొని సమైక్యాంధ్ర కట్టపై సభ నిర్వహించడం జరిగింది.సభకు మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఏవి.భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించగా ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు టి.శివరాం,మోటర్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు బి,లక్ష్మన్న, సిఐటియు మండల పట్టణ అధ్యక్షులు పి. రామాంజనేయులు,నక్కి శ్రీకాంత్,రైతు సంఘం మండల అధ్యక్షులు బి.నాగమద్దయ్య, సున్నం బట్టీల యూనియన్ నాయకులు బి.నాగన్న,లారీ యూనియన్ నాయకులు మహానంది,హుస్సేన్ పీరా,శివ రంగస్వామి,నూర్ భాషా, జబ్బార్,కిట్టు,నారాయణ, ఘన మద్దిలేటి,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీను,మద్దయ్య, మనోహర్,శ్రీనివాసులు, వెంకటేశ్వర రెడ్డి,సూరన్న, బాబు,శివయ్య,ప్రైవేట్ స్కూల్ బస్సు యూనియన్ నాయకులు మద్దిలేటి, నాగరాజు,మెకానిక్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె.హుస్సేన్, లింగం,ఐచర్ యూనియన్ నాయకులు





మస్తాన్,వివోఏ యూనియన్ నాయకులు గుండాలయ్య,లక్ష్మణ్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కీహరి లతోపాటు వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.అనంతరం ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులుటి.శివరాం,డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఏవి.భాస్కరరెడ్డి, సిఐటియు మండల,పట్టణ అధ్యక్షులుపి.రామాంజనేయులు,నక్క శ్రీకాంత్,రైతు సంఘం మండల అధ్యక్షులుబి.నాగమద్దయ్య లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్లను బాధ్యులను చేస్తూ ప్రమాదాల నివారణ పేరుతో కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న డ్రైవర్ల మెడకు ఉరితాడు లాంటి భారత న్యాయ సంహిత 2023 హిట్ అండ్ రన్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ చట్టంలోని సెక్షన్ 106/1 ప్రకారం ప్రమాదానికి కారణమైన డ్రైవర్ కు పదేళ్ల జైలు శిక్ష,7 లక్షల జరిమానా, అదే విధంగా




ప్రమాదం జరిగిన ప్రాంతం నుంచి డ్రైవర్ పారిపోతే హిట్ అండ్ రన్ సెక్షన్ 106/2 ప్రకారం పదేళ్ల జైలు శిక్ష,పది లక్షల జరిమానాలు విధిస్తూ కార్మికుల వాదన వినకుండా ఏకపక్షంగా నిరంకుశంగా చట్టాలు చేయడం జరిగిందన్నారు.ఈ చట్టాలు అమలులోకి వస్తే రవాణా రంగంలో పనిచేయడానికి ఎవరూ ముందుకు రారని ప్రభుత్వ దోపిడీ విధానాలతో ఇప్పటికే సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న రవాణా రంగం మరింత సంక్షోభంలోకి కూరుకు పోతుందని ఈ రంగంపై ప్రత్యక్షంగా,పరోక్షంగా ఆధారపడి జీవనం సాధిస్తున్న కోట్లాది కుటుంబాలు రోడ్డున పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు.కనుక ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని బిజెపికి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు

## శుక్రవారం నుంచి శ్రీశైలంలో మహాకుంభాభిషేక మహోత్సవాలు..




విభారె న్యూస్ ఫిబ్రవరి 16 శ్రీశైలం..శ్రీశైల మహా క్షేత్రంలో శుక్రవారం నుంచి ఈనెల 21 వరకు మహాకుంభాభిషేక మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. ఈనెల 21న శాంతిహోమం, పౌష్టిక హోమం,మహా పూర్ణాహుతి, పునరుద్ధరించిన ఆలయాల్లో యంత్ర ప్రతిష్ఠలు,శివలింగ, నందీశ్వరుల ప్రతిష్ఠ,శివాజీ గోపురంపై సువర్ణ కలశ ప్రతిష్ఠ, విమాన గోపురాలు, ప్రధాన గోపురాలు, మూలమూర్తులు, ఇతర దేవతామూర్తులకు మహాకుంభాభిషేకం నిర్వహించనున్నట్లు వివరించారు.

## టిడిపి పార్టికి చెందిన 100 కుటుంబాలు శిల్పా సమక్షంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



మాజీ ఎమ్మెల్యే బుడ్డాకు శ్రీశైలం మండలంలో హై షాక్ తగిలింది. శ్రీశైలం నియోజకవర్గం శ్రీశైలం మండలంలోని లింగాలగట్టు వైజాగ్ క్యాంపు నందు టిడిపి పార్టీ నాయకులు దేవుడు, నూకరాజు, ఎర్రయ్య, మైలపల్లి మల్లికార్జున ఆధ్వర్యంలో100 కుటుంబాలుశ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సమక్షంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే శిల్పా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## శుక్రవారం శ్రీ వినాయకుడి ఆలయంనకు హుండీని బహుకరించిన దేవకీ జనార్ధన్.....



విభారె న్యూస్ ఫిబ్రవరి 16 ఎమ్మిగనూరు..స్థానిక గాంధీనగర్ లో వెలిసిన శ్రీ వినాయక స్వామి ఆలయంనకు శుక్రవారంశ్రీ రాజేశ్వరి బుక్ స్టాల్ యజమాని దేవకి జనార్ధన్ వారి తల్లితో కలిసిఆలయమునకుహుండీని బహుకరించారు. ఆలయ అర్చకులు హుండీకిపూజలుజరిపిజనార్ధన్కుటుంబసభ్యులకు ఆయురారోగ్యాలను ప్రసాదించమని శ్రీ వినాయక స్వామిని కోరుకున్నారు.

# అర్బన్ హెల్త్ సెంటర్ల పై అకస్మిక తనిఖీలు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 16- పట్టణంలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ల పై ఆకస్మిక తనిఖీలు చేసిన మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి. అర్బన్ హెల్త్ సెంటర్లలో సిబ్బంది సమయపాలన పాటించడంతో పాటు వందశాతం బయోమెట్రిక్ హాజరు వుండేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో సలీంనగర్. ఎమ్ ఎస్ నగర్. గాంధీ నగర్. ఎన్ జీ ఓ కాలనీ. వైయస్ ఆర్ నగర్. అర్బన్ హెల్త్ సెంటర్ల ను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్బన్ హెల్త్ సెంటర్లలో సిబ్బంది బయోమెట్రిక్ హాజరు వందశాతం వుండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.



ఇన్ టైమ్ తో సమానంగా సిబ్బంది హాజరు ఔట్ టైమ్ లో కూడా ఉండాలని కమిషనర్ సూచించారు . కమిషనర్ వెంట మున్సిపల్ డీఈ జయ భారత్ రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. ఎఇ హిమబిందు. తదితరులు ఉన్నారు.

## బ్రహ్మోత్సవాలకు రథం సిద్ధం

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 16- నంద్యాల జిల్లా మహానంది క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రథాన్ని సిద్ధం చేయడం జరిగిందని ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రథసప్తమి సూర్య జయంతి సందర్భంగా మహానంది క్షేత్రంలో శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి దేశ ప్రజలు ఆరోగ్యం చేకూరాలని ఆశిస్తూ ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సూర్యపూజ,ఆదిత్య యంత్రారాధన, సూర్యుడికి త్రిచ పూజావిధానంలో అర్ఘ్య ప్రదానం చేసి సూర్యనమస్కారాలు ఆచరించి,రథమునకు ఆవాహన చేసి రథాన్ని కదిలించడమైనది. ఆనవాయితీ ప్రకారం రథసప్తమి సూర్య జయంతి రోజు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రథాన్ని సిద్ధంగా ఉంచడం జరుగుతోంది . ఈ కార్యక్రమంలో వేద పండితులు. నిత్యం కూరగాయల వితరణ చేస్తున్న మార్కెట్ ప్రసాద్. ఆలయ సిబ్బంది. భక్తులు పాల్గొన్నారు.



# పోలీసు సమస్యల పరిష్కారమే గ్రీవియన్స్ డే

### నంద్యాల జిల్లా ఎస్పీ కె . రఘువీర్ రెడ్డి




విభారె న్యూస్నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 16-పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారంనంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలోవివిధపోలీసుస్టేషన్లుఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్సఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు.పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది సతమతపడకుండా వారి సమస్యల తొలగించి రాబోయే ఎన్నికలలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియచేశారు .సిబ్బంది యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

# పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వద్దు

### అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 16- పారిశుధ్య నిర్వహణపై కార్మికులు నిర్లక్ష్యం విడాలని అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆర్టీసీ బస్టాండ్ నుంచి సంజీవనగర్ గేటు వరకు జరుగు తున్న శానిటేషన్ పనులను డ్రైనేజీ పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలిచ్చారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి మాట్లాడుతూ కాలువల్లో వ్యర్థాలు చెత్త చెదారం వేయడం వల్ల మురికి కాలువలు నిండి పోతున్నాయని ఆయన అన్నారు. ప్రజలు చెత్త చెదారం కాల్వల్లో వేయడం మానుకోవాలని సూచించారు. అసిస్టెంట్ కమిషనర్ వెంట శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. సచివాలయ సిబ్బంది. మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## చెత్త సేకరణ కు ప్రతి ఒక్కరూ సహకరించాలి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 16- పట్టణంలో చెత్త సేకరణ కు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు ప్రత్యేక వార్డ్ శానిటేషన్ పనులను లలిత నగర్. గోపాల్ నగర్, దేవనగర్-02 వార్డుల నందు మునిసిపల్ కమిషనర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పట్టణం పరిశుభ్రంగా ఉండాలంటే చెత్త సేకరణ వారికి అందరూ సహకరించాలని కోరారు. కమిషనర్ వెంట వార్డ్ కౌన్సిలర్ మరియు శానిటరీ మేస్త్రీ, శానిటరీ సెక్రెటరీ లు ఉన్నారు.


## పురపాలక సంఘము, నంద్యాల

ఆర్.ఒ.సి. నెం:315/2015/ఎ1 — పురపాలక సంఘము, నంద్యాల. తేది:15.02.2024.

**పత్రిక ప్రకటన**

నంద్యాల పురపాలక సంఘమునకు సంబందించి ఈ దిగువ తెలిపిన షాపింగ్ కాంప్లెక్స్‌లలోని ఖాళీగా వున్న షాపు రూములను తేది:26-02-2024 ఉదయం 11 గం॥లకు పురపాలక సంఘ కార్యాలయం నందు జరుపబడునని తెలియజేయడమైనది. మరియు కమీషనరు గారు లేదా వారి అనుమతి పొందిన అధికారిచే బహిరంగ వేలము పాట నిర్వహించబడునని కూడా తెలియజేయడమైనది.

| క్ర. సం | షాపింగ్ కాంప్లెక్స్ పేరు | షాపు రూము నెం |
|---|---|---|
| 1 | N.T.R. కాంప్లెక్స్. | 26,29,32 |
| 2 | పాత మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ | 12,1N,6N-7N,8N-9N |
| 3 | మునిసిపల్ హైస్కూలు దగ్గర | 8, 11-12(Upstair) |
| 4 | ఆర్.ఎఫ్. రోడ్ | 3 |
| 5 | న్యూ నాగులకుంట రోడ్ నెం.2 | 2 |
| 6 | సత్రంబడి | 1 |
| 7 | ఆర్.టి.సి. బస్టాండ్ | 6-7(UP),8-9-10(UP) |
| 8 | గర్ల్స్ హైస్కూల్ ప్రక్కన | 3,4,8,9,11 |
| 9 | న్యూ నాగులకుంట, ప్రతాప్ టాకీస్ | 11 |

సదరు బహిరంగ వేలమునందు పాల్గొనదలచిన వారు ఇతర వివరముల కొరకు మునిసిపల్ కార్యాలయములోని రెవిన్యూ విభాగము నందలి ఎ1 గుమాస్తాను పని వేళలలో సంప్రదించవలెను మరియు పాటలో పాల్గొనదలచినవారు పాటకు 3 రోజుల ముందుగా సాల్వెన్సీని కార్యాలయములోని ఎ1 గుమాస్తాకు అందచేయవలెనని తెలియజేయడమైనది.

కమీషనర్
నంద్యాల పురపాలక సంఘం


EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190